సింగరేణి ఓసీపీ -2కు భూములు ఇవ్వం

మాట్లాడుతున్న గ్రామస్తులు

- తేల్చి చెప్పిన రాజాపూర్ గ్రామస్తులు

రామగిరి, ఏప్రిల్ 21 : ఆర్జీ -3 ఓసీపీ -2 ప్రాజెక్ట్‌కు తమ పంట భూములను ఇచ్చేది లేదని రాజాపూర్, బుధవారంపేట గ్రామస్తులు తేల్చి చెప్పారు. తమ గ్రామ రైతులపై పెట్టిన పోలీస్ కేసులు ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు అక్కడి గ్రామస్తులు సోమవారం జీపీ వద్ద సమావేశమై విలేకరులతో మాట్లాడారు. తమ గోడు వెళ్లబోసుకున్నారు. తమ గ్రామాలకు చెందిన 88 ఎకరాల పంట భూములు తీసుకునేందుకు సింగరేణి అధికారులు చేస్తున్న సర్వే చేయడం ఆపాలన్నారు. తమ గ్రామానికి రెండు వందల మీటర్ల దూరం ఉన్న ఓసీపీ -2లో చేస్తున్న పేలుల్ల వల్ల వెలువడిన దుమ్మ ధూళితో అనారోగ్యానికి గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2015లో అవార్డు చేసిన ప్రకారం 708 ఎకరాల భూములతోపాటు తమ నివాసాలను తీసుకొని పరిహారంతోపాటు ఆర్ అండ్‌ఆర్ ప్యాకేజీ కల్పించి యువతకు ఉపాధి, ఉద్యోగాలు ఇస్తే తమ గ్రామాన్ని సింగరేణికి అప్పగిస్తామని చెప్పారు. కానీ కేవలం 88 ఎకరాలు తీసుకొని ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. తమకు తెలియకుండానే ఈ నెల 17న అధికారులు సర్వేకు వస్తే వద్దని చెప్పినందుకు తమపై కేసులు పెట్టారన్నారు. ఓసీపీ -2 ప్రాజెక్ట్‌కు చెందిన డిప్యూటీ మేనేజర్ కోల శ్రీనివాస్ సర్వేకు వచ్చి మీకు అసలు పట్టా భూమి ఉందా అని రైతులను దబాయిస్తూ బెదిరింపులకు గురి చేసి తిరిగి తమపై కేసు పెట్టారని, ఆ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆ కారణంగా తమ భూములు తీసుకునే యత్నాం చేస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

పాఠశాలకు బెంచీల వితరణ

సుల్తానాబాద్, ఏప్రిల్ 21 : విద్యార్థుల అవసరాన్ని గుర్తించి తాను పనిచేస్తునన పాఠశాలకు బెంచీలు వితరణ చేశారు హెచ్ఎం వీర శారదా-లక్ష్మణ్ దంపతులు. రూ. 40 వేల విలువైన బెంచీనలు పాఠశాలకు విరాళంగా అందజేశారు. స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలకు సోమవారం 40 బెంచీలు అందజేశారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. మానవతా దృక్పథంతో బెంచీలు అందజేసిన ప్రధానోపాధ్యాయురాలు శారదను పలువురు అభినందించారు.

'భూ భారతి'పై అవగాహన సదస్సులు

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఎలిగేడు, ఏప్రిల్ 21 : రైతుల భూములకు భరోసా కల్పించేలా భూభారతి చట్టం రూపొందిందని కలెక్టర్ శ్రీ కోయ హర్ష అన్నారు. తెలంగాణ భూభారతి చట్టం-2025పై మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడారు. గతంలో భూముల విషయంలో ఏవైనా అభ్యంతరాలుంటే సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. తహసీల్దార్ పరిష్కరించే చిన్న చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరకు రావడంతో పరిష్కారంలో జాప్యమయ్యేదని చెప్పారు. భూభారతి ద్వారా కిందిస్థాయి అధికారులకు బాధ్యతలు అప్పగించారని, భూమికి సంబంధించిన చిన్న చిన్న సమస్యలు మండల స్థాయిలో సత్వర పరిష్కారమవుతాయఅన్నారు. అనంతరం ఎలిగేడులో పీఏసీఎస్ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. లాలపల్లెలో ఉపాధిహామీ పనులు పరిశీలించారు. సుల్తాన్‌పూర్‌లో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల టీచర్ వావిలాల సంధ్యారెడ్డిని ఉద్యోగ విరమణ పొంద గా ఆమెను సన్మానించారు. డైనింగ్ హాల్, కాంపౌండ్ పనులను పరిశీలించారు. ఎలిగేడు, నర్సాపూర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ దాసరి వేణు, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, డీఎం శ్రీకాంత్, తహసీల్దార్ బషీరొద్దీన్, ఎంపీడీవో భాస్కర్ రావు, ఎంపీవో కిరణ్, ఏవో ఉమాపతి, సింగిల్ విండో చైర్మన్ గోపు విజయ భాస్కర్ రెడ్డి, డిప్యూటి తహసీల్దార్ కిరణ్, గిర్దావర్ జయ, నాయకులు పాల్గొన్నారు.

భూ భారతిపై అవగాహన

జూలపల్లి, ఏప్రిల్ 21 : జూలపల్లిలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో 'భూ భారతి' చట్టంపై రెవెన్యూ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వేణు మాట్లాడారు. రెవెన్యూ రికార్డుల్లో తప్పుల సవరణ, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, పట్టాదారు పాస్ పుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, వారసత్వ భూముల మ్యుటేషన్, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు పొందడంపై వివరించారు. కార్యక్రమంలో ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్‌రావు, తహసీల్దార్ స్వర్ణ, డీటీ అనిల్‌కుమార్, ఎంపీడీవో పద్మజ, ఏవో ప్రత్యూష, ఎంపీవో అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలి

పెద్దపల్లి, ఏప్రిల్ 21: పారదర్శకంగా రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులను ఎంపిక చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంపై సంబంధిత అధికారులతో కలెక్టరేట్‌లో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులు యువకులకు అవసరమైన మార్గదర్శకాలు అందించాలని తెలిపారు. ఈనెల 23 లోగా బ్యాంకర్లు, మండల స్థాయి అధికారులు సంయుక్తంగా దరఖాస్తులను పరిశీలించి సిబిల్ స్కోర్, గతంలో ఎస్‌పీఏ ఉందా వంటి ప్రమాణాలు పరిశీలించి అనర్హుల దరఖాస్తులు తొలగింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. రూ. 50 వేల వరకు 100 శాతం సబ్సిడీ, రూ లక్ష వరకు 90 శాతం సబ్సిడీ, రూ. 2 లక్షల వరకు 80 శాతం సబ్సిడీ, రూ. 4 లక్షల వరకు 70 శాతం సబ్సిడీతో యూనిట్ల ఉన్నాయని పేర్కొన్నారు. దరఖాస్తుల స్క్రూటీని తరువాత పథకానికి ఒక దరఖాస్తు ఎందుకు ఎంపిక చేస్తున్నాం, మరొకరి దరఖాస్తు ఎందుకు తిరస్కరిస్తున్నామో కారణాలు తెలియజేస్తూ జిల్లా కమిటీకి పంపాలని సూచించారు. సమావేశంలో డీఆర్‌డీవో ఎం కాళిందిని, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే రంగారెడ్డి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి వినోద్ కుమార్, సంబంధిత ప్రతినిధులు పాల్గొన్నారు.

ఖమ్మంపల్లిలో బడిబాట

ముత్తారం, ఏప్రిల్ 21: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, పిల్లలను సర్కారు స్కూళ్లలో చేర్పించాలని ఎంఈవోహరిప్రసాద్ కోరారు. ఖమ్మంపల్లిలో ఉపాధ్యాయులు సోమ వారం బడిబాట నిర్వహించారు. విద్యార్థుల ఇండ్లకు వెళ్లి తల్లితండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, వారి బోధన విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. ఉచితంగా పాఠ్య పుస్తకాలు, దుస్తులు మధ్యాహ్న భోజన వసతులు కల్పిస్తున్నామన్నారు. ఇక్కడ హెచ్ఎం డీ మల్లయ్య, ఉపాధ్యాయులు మమత, పద్మ, శ్రీనివాస్, సునీల్ విద్యార్థులు పాల్గొన్నారు.

గుంజపడుగులో పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ విడుదల

మంథని రూరల్, ఏప్రిల్ 21: ఈ నెల 27న హనుమకొండలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్లను మండలంలోని గుంజపడుగు గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం విడుదల చేశారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు నాయకులు పోస్టర్లను ఆవిష్కరించడంతో పాటు సభకు అధిక సంఖ్యలో ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, శ్రీనివాస్, కుంట రాజు, దేవళ్ల విజయ్‌కుమార్, రమేష్, శేఖర్, ప్రసాద్, సదాశివ్, కార్యకర్తలు ఉన్నారు.

అల్ఫోర్స్‌లో గ్రాడ్యుయేషన్ డే

గ్రాడ్యుయేషన్ డేలో చిన్నారులతో అల్ఫోర్స్ విద్యాసంస్థల అభినేత నరేందర్ రెడ్డి

సుల్తానాబాద్, ఏప్రిల్ 21 : సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో సోమవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ పూర్తి చేసుకుని మొదటి తరగతిలోకి అడుగుపెడుతున్న చిన్నారులకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వీ నరేందర్ రెడ్డి పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులతో నిత్య శిక్షణతో విద్యార్థులకు అన్ని రంగాల్లో బోధన అందిస్తున్నాని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు సైతం కార్పొరేట్ సంస్థలకు దీటుగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. యూకేజీ విద్యార్థులు ఇంగ్లిష్‌పై పట్టు సాధిస్తూ, ఎంతో అద్భుతంగా మాట్లాడుతున్నారని అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT : PEDDAPALLI
O. S. NO. 64 OF 2025
Between:
Chittaveni Rajeshwari ...Plaintiff
AND
Godugu Lasma Yellu and others ...Defendants
To,
D6: Ambati Asamma, W/o. Swamy, Age: 36 years, Occ: House wife, R/o. Goureddypet V/o Peddapalli Mdl & Dist.
Whereas, the plaintiff filed the above suit in O.S.No. 64/2025 against you for partition and separate possession. The said suit is posted on **28-04-2025** for your appearance and written statement if any. Therefore, you are hereby ordered to appear in person or through Advocate on the above said date at **10-30 Am** in the forenoon to answer the claim if any. Otherwise the matter will be decided on merits.
// BY ORDER OF THE COURT //
NDH: 28-4-2025
Sd/- **D.V. RAMANA REDDY,** Advocate
H.No. 1-2-34/B/A/C, Opp: LIC Office Lane, Pragathinagar, Peddapalli. Cell: 98492 71839

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME
నేను **చౌడారపు జమున రాణి** W/o. **సుదర్శన్** (పాత పేరు), H.No. 1-99/2/1, హస్నాబాద్, జగిత్యాల మండలం, జగిత్యాల జిల్లా. నాపేరు **అక్కినపెల్లి కళ్యాణి** W/o. **సుదర్శన్** (కొత్తపేరు)గా మారినది.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఎంపీ వర్గీయుల ఫ్లెక్సీ చించివేత

ఎంపీ వర్గీయులు పెట్టిన ఫ్లెక్సీ

రామగిరి, ఏప్రిల్ 21: సెంటినరీకాలనీ కార్మిక క్షేత్రంలోని ఆర్జీ-3 జీఎం ఆఫీస్‌కు సమీపంలో పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ వర్గీయులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గంటల వ్యవధిలోనే గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. ఇది ఎవరు తొలిగించారో తెలియదు కానీ, సొంత పార్టీ వారే చేసి ఉంటారని ఎంపీ వర్గీయులు భావిస్తున్నారు. ఈ ఫ్లెక్సీలో మంత్రి ఫొటో లేకపోవడం, ఎంపీ అభిమానులు కట్టిన ఫ్లెక్సీ చించివేడం కాంగ్రెస్ వర్గీయుల్లో చర్చనీయాంశంగా మారింది.

పాఠశాలకు ఫర్నిచర్ వితరణ

ధర్మారం,ఏప్రిల్21: నంది మేడారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల 1994-1995 బ్యాచ్ విద్యార్థులు పాఠశాలకు ఫర్నిచర్ వితరణ చేవారు. .ఇటీవల పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధిగా తమ వంతుగా చేయూతనివ్వాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా పాఠశాలకు 12 కుర్చీలు హెచ్ఎం కే వసంతకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి బి. రాజకుమార్, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ఆకారి రాజేశం,ఎంపెల్లి ప్రవీణ్, తోకల వంశీ, పెంచికల లింగమూర్తి, ఆవునూరి తిరుపతి పాల్గొన్నారు.

అమరుల కుటుంబాలకు న్యాయం చేయాలి

కోల్‌సిటీ, ఏప్రిల్ 21: అడవి బిడ్డల హక్కుల కోసం నాటి ప్రభుత్వంతో పోరాడి ప్రాణాలర్పించిన ఆదివాసీ అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ప్రజా సంఘాల నాయకుడు పుట్ట రాజన్న డిమాండ్ చేశారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలో గల స్నేహ సాహితీ గ్రంథాలయంలో ఇంద్రవెల్లి అమరవీరుల వర్ధంతి సభ నిర్వహించారు. ముందుగా అమరులకు నివాళులర్పించారు. కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అడవులను నమ్ముకొని బతుకుతున్న ఆదివాసీలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో కాశిపేట లక్ష్మీనారాయణ, కే.శ్రీనివాస్, భాస్కర్, రమేష్, బాలరాజ్, రవి, చారి తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠువ్యాధి రహిత సమాజం కోసం కృషి

సుల్తానాబాద్‌రూరల్, ఏప్రిల్21: కుష్ఠు వ్యాధి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర కుష్ఠు వ్యాధి నివారణ బృందం సభ్యులు వెంకటేశ్వరా చారి కోరారు. గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం బృందం సందర్శించింది. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలకు కుష్ఠు వ్యాధి నివారణ మార్గాలపై అవగాహన కల్పించారు. ఈ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స అందించిన్నట్లయితే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చన్నారు. కుష్ఠు వ్యాధి సర్వే గురించి అడిగితెలుసుకున్నారు. అంతకు ముందు పీహెచ్‌సీ రికార్డులను పరిశీలించి సూచనలను చేశారు. జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్నకుమారి ఉన్నారు.

మున్సిపల్ అధికారుల అలసత్యం

- తాగునీటి బావిలో బ్లీచింగ్ పౌడర్ చల్లిన మాజీ కౌన్సిలర్

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్ 21: పట్టణంలోని 12వ వార్డులోని కుమ్మరి బావి, కంచర బావుల నుంచి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో తాగునీటిని తీసుకువెళ్తారు. మున్సిపల్ అధికారులు అలసత్యం కారణంగా నెలలు గడుస్తున్నా బ్లీచింగ్ పౌడర్ నీటిలో కలుపకపోవడంతో వల్ల బావిలో కీటకాలు పెరిగి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని భావించిన మాజీ కౌన్సిలర్ సురేశ్‌బాబు స్పందించారు. సామాజిక స్పృహతో సోమవారం సొంత ఖర్చులతో బ్లీచింగ్ పౌడర్ బ్యాగ్ కొనుగోలు చేశారు. కంచర, కుమ్మరి బావుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ సందర్భంగా సురేశ్‌బాబు మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్, అధికారులు పాలక వర్గం ముగియగానే ప్రజల గురించి ఆలోచించడం లేదని ఆరోపించారు. అందుకే తానే సొంతంగా బ్లీచింగ్ పౌడర్‌ను తాగునీటి బావుల్లో కలిపినట్లు తెలిపారు. గతంలో కూడా మున్సిపల్ అధికారులు మురికి కాలువను శుభ్రం చేయకుంటే తానే శుభ్రం చేశానని గుర్తు చేశారు. మున్సిపల్ అధికారులు ప్రజల కోసం పనిచేయాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ప్రతి నిర్వాసిత కుటుంబానికి ఉద్యోగం కల్పించాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

జ్యోతినగర్, ఏప్రిల్ 21: ఎన్టీపీసీలో భూములు కోల్పోయిన ప్రతీ కుటుంబానికి ఉద్యోగం కల్పించి న్యాయం చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ కోరారు. ఎన్టీపీసీ ఈడీసీ మిలినీయం హాల్‌లో ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్ ప్రభావిత గ్రామాలు, డివిజన్ల అభివృద్ధి, సంక్షేమంపై సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనంతగా రామగుండం నియోజక వర్గంలో 73వేల ఎకరాల భూమిని పరిశ్రమల అవసరాలు, ప్రభుత్వ రంగ సంస్థలకు ఏర్పాటుకు సేకరణతో వేలాది కుటుంబాలకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. ప్రభావిత ఏరియాలోని ప్రతి నిరుద్యోగికి ఉపాధి కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. ప్లాంటులో పనిచేసే ప్రతి కార్మికుడి కుటుంబానికి ఎన్టీపీసీ సూపర్ స్పెషాలిటీ దవాఖాన ఏర్పాటుతో మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఆర్ఎఫ్‌సీఎల్ ప్రభావిత వీర్లపల్లి గ్రామాన్ని అధికారులు సురక్షిత ప్రాంతానికి తరలించి వారికి స్థలం, ఇంటి నిర్మాణం చేపట్టాలన్నారు. ఎల్కలపల్లి గేట్‌ను తొలగించి ప్రజల రవాణకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఇక్కడ రెవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, ఎన్టీపీసీ ఎజీఎం హెచ్ఆర్ బిజోయ్‌కుమార్ సిక్దర్, ఆర్ఎఫ్‌సీఎల్ హెచ్ఆర్ అధికారి సోమనాథ్, రామగుండం ఇన్‌చార్జి తహశీల్దార్ ఈశ్వర్, అధికారులు ఉన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ఏప్రిల్ 21: రామగుండం నగరపాలక సంస్థ పరిధి జనగామలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్‌తో కలిసి సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం సింగరేణి నిధులు దాదాపు మరో రూ. 15లక్షలతో ఏర్పాటు చేసిన ఐకేపీ సెంటర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామ శివారులో నిర్మిస్తున్న ర్యాపిట్ గ్రావిటి ఫిల్టర్ ప్రాజెక్టు నిర్మాణ పనులను సందర్శించి అధికారులను అభినందించారు. ఇక్కడ డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, ఏరియా ఇంజినీర్ దాసరి వెంకటేశ్వర్‌రావు, డీజీఎం ఫారెస్ట్ కర్ణ, ఎస్‌సీ సివిల్ వరప్రసాద్, డివైఎస్‌సీ సివిల్ వసంత్‌కుమార్, ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ కే స్వామి, కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, ముస్తాఫా, పొలసాని శ్రీనివాస్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేశ్, జనగామ శివ, సాయిలు, నారాయణ, శ్రీనివాస్, స్వామి, తదితరులు ఉన్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

అభివాదం చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

గోదావరిఖని, ఏప్రిల్ 21: బీజేపీ ప్రభుత్వ అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె మోదీ ప్రభుత్వానికి ఒక హెచ్చరిక కావాలని వక్తలు పేర్కొన్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జిల్లా కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పారిశ్రామిక సదస్సులో ట్రేడ్ యూనియన్ల నాయకులు మాట్లాడారు. దశాబ్దాల పాటు కార్మికవర్గం పోరాడి సాధించుకున్న చట్టాలు, హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హరిస్తున్నదన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికవర్గంపై ఉందన్నారు. ప్రధానంగా నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్‌తో జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని వందశాతం విజయవంతంతో కేంద్ర ప్రభుత్వానికి సమ్మె చెంపపెట్టుగా నిలవాలన్నారు. ఇక్కడ ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులు జమీల్, కడారి సునీల్, ఎర్రవెల్లి ముత్యంరావు, కే రాజన్న, ఈ నరేశ్, కే విశ్వనాథ్, శనిగారపు చంద్రశేఖర్, వేల్పుల కుమారస్వామి, గూడూరు వైకుంఠం, రాజేశం, దాముక లచ్చయ్య, తోకల రమేశ్, బిక్షపతి, నాగమణి, మెండె శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

జేఎన్టీయూలో కొనసాగుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల సమ్మె

మోకాళ్లపై కూర్చొని నిరసన తెలుపుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు

రామగిరి, ఏప్రిల్ 21 :రాష్ట్రంలోని 12 విశ్వ విద్యాలయాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మంథని జేఎన్టీయూ కళాశాలకు చెందిన కాంట్రాక్టు అధ్యాపకులు చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం కొనసాగింది. మోకాళ్ల పై కూర్చొని దీక్ష చేపట్టారు. తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. తమకు అన్ని విద్యార్హతలు కల్గి ఉండి, ఎన్నో ఏళ్లుగా కళాశాలలో పని చేస్తున్నామని, తమ సేవలను గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగ భద్రతతో కూడిన బేసిక్ ,డీఏ,హెచ్ ఆర్ఏ, 3 శాతం ఇంక్రిమెంట్ అమలు చేయాలన్నారు.

ఎన్టీపీసీలో ఫుట్‌బాల్ ప్రీమియర్ లీగ్ పోటీలు

జ్యోతినగర్, ఏప్రిల్ 21: రామగుండం ఎన్టీపీసీ స్పోర్ట్స్ కౌన్సిల్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ ఉద్యోగులకు యాజమాన్యం సోమవారం రాత్రి ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని మహాత్మగాంధీ స్టేడియంలో కొత్తగా ఫుట్‌బాల్ ప్రీమియర్ లీగ్ పోటీలు నిర్వహిస్తున్నది. ఎన్టీపీసీ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్సీ జీఎం అలోక్‌కుమార్ త్రిపాఠి ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. మొత్తం ఎనిమిది టీమ్‌లలో 14మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. మ్యాచ్‌లో టీమ్‌కు ఐదుగురు చొప్పున మొదటి రోజున రెండు మ్యాచ్‌లలో రెండు టీమ్‌లు పోటీలో తలపడ్డాయి. ఇక్కడ ఎన్టీపీసీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రధానకార్యదర్శి జ్ఞానేశ్వర్ జాడీ, కమిటీ సభ్యులు ఉన్నారు.

యాదవ సంఘ గ్రామ కమిటీ ఏకగ్రీవం

మంథని రూరల్, ఏప్రిల్ 21: మండలంలోని రచ్చపల్లి గ్రామం యాదవ్ సంఘం ఎన్నికలు సోమవారం నిర్వహించారు. ఎన్నికల అధికారిగా శివ ప్రసాద్ వ్యవహరించారు. కార్యకవర్గంలోని 9 సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సింగన వేన మల్లేశ్, ఉపాధ్యక్షుడిగా ఏదండ్ల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి ఆసరి నాగరాజు, డైరెక్టర్లుగా కనవేన కొమురయ్య, సంజీవ్, కుమార్, ఓదెమ్మ, రజిత, రమేష్‌లను ఎన్నుకు న్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.

బొమ్మారెడ్డిపల్లిలో పోషణ్ పక్వాడ్ అభియాన్

ధర్మారం,ఏప్రిల్ 21: మండలంలోని బొమ్మారెడ్డిపల్లి గ్రామంలో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ శాఖ సూపర్వైజర్ బ్లాండీనా తల్లులకు పోషకాహారం గురించి వివరించారు.

అర్హులందరికీ వర్తింపజేయాలి

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 21: రాజీవ్ యువ వికాసం పథకం అర్హులైన వారందరికీ వర్తింపజేసేలా చూడాలని ఎంపీడీవో కొప్పుల శ్రీనివాస్ కోరారు. పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సంబంధిత బ్యాంకుల నుంచి రుణాలు అందించే విషయమై బ్యాంకు అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ పథకం కోసం ఇప్పటికే మండలంలోని 30 గ్రామపంచాయతీలలో 3989 మంది దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. ఇందులో గ్రామాల వారీగా అర్హులను గుర్తించాలన్నారు. అర్హులందరరికి అవకాశం లభించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సూచించారు. ఈ సమావేశంలో వివిద బ్యాంకుల అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలి

ముత్తారం, ఏప్రిల్ 21: రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతు పెద్ది కిషన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడంతో కేంద్రం నిధులు రాక గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుందని పేర్